సుబ్బారావు ఒక్కడూ పీటల మీద కూచుంటున్నాడని తెలిసినా నేను కంగారుపడలేదు. పురాణాలలో అటువంటి వ్రతముందో లేదో నాకు తెలియదు. ఈ వ్రతం ఏ స్మార్తం నేర్చినవాడూ చెప్పగా నేను వినలేదు. శిలప్పదికారంలో లేదు, భీమ ఖండంలో లేదు, ఆధునిక సంతోషీమాతావలంబకులు ఒప్పలేదు. నాస్తికులు చెప్పలేదు. గాంధీగారు ఆచరించమని కాని, గోరాగారు ప్రచారం చేయమని కానీ, ప్యారేలాల్‌కి, లవణంగారికీ చెప్పినట్లు రాయలేదు.

తంతానికి గొప్ప తత్వముంది తెలుసా? జీర్ణ భాగాలు కల ఈ శరీరంలో జీర్ణ క్రియకు, సృష్టి స్థితి లయలకు ఇవి సంకేతమని పెసర భాగవతం, లీలావిలాస స్కంధంలో రాశాడు నీకు తెలుసా?'' అన్నాడు పైకి తలెత్తకుండానే.

''కొందరి జీర్ణక్రియకు పెసరపప్పు పరమాంకం పాడుతుందిలే'' అన్నాను సన్నగా నవ్వుతూ.

సుబ్బారావు వక్కాణించి ''అధిక ప్రసంగం. స్నానం చేసిరా. నీళ్లతో పాటు నువ్వు భోక్తగా దయచేయి. వ్రతం చూసి, పెసరట్లు తిని వ్రత ఫలం పొంది ముక్తి పొంది మరీ వెళ్ళు'' అన్నాడు ముక్కు మూసుకుంటూ.

కాస్త అర్థమైనట్లు నేను లోపలకు వెళ్ళాను. ''రండి అన్నయ్యగారూ, మీరూ స్నానం చేసి ఇలా రండి. ఓ వాయ పప్పు రుబ్బాక, అక్కడికి వెళ్ళి కూర్చుందురు గాని'' అంది శ్యామల.

''ఇప్పుడు ఇన్ని ఏర్పాట్లు ఎందుకు చేస్తున్నారండీ, తీరామోసి పదకొండు గంటలకి మగపెళ్ళివారు

# సహస్ర పెసరోదయ వ్రతం

## పన్నాల సుబ్రహ్మణ్య భట్టు

అయినా సుబ్బారావు ఈ వ్రతానికి సిద్ధపడ్డాడు. ఊరందరిదీ ఒక దారి, సుబ్బారావుది ఒక దారని నాకు తెలుసు. కానీ తీరా పీటల మీద ఒక్కడూ కూర్చునేసరికి కొంచెం అనుమానం వచ్చింది. గుమ్మంలోకి వెళ్తానే ''ఏరా మీ శ్యామల ఊళ్ళో లేదా?'' అన్నాను. సుబ్బారావు వెనక్కి చూపించాడు అట్లకాడతో. మంచి పదునుగా, నునుపుగా వెడల్పుగా వుండి, ఆ అట్లకాడ చూడముచ్చట వేస్తోంది. అట్లకాడ మొనపై అగ్నిహోత్రం కాంతులు పడి మిరిమిట్లు గొలుపుతున్నాయి.

''నాలుగు రోజులైంది ఈ కొత్త కాడ తెచ్చి. ఎలా వుంది?'' అన్నాడు సుబ్బారావు పీటలమీద నుండే.

''నీ 22వ అట్లకాడ బానే వుంది కానీ శ్యామలేది?'' అన్నాను.

''వంటింట్లో పప్పు నానబోస్తోంది. సుముహూర్తం ఇంకా ముప్ఫయి రెండు నిమిషాలు మాత్రమే వుంది. వెళ్ళి కాస్త సాయం చేయి పో'' అన్నాడు.

''సుముహూర్తం దేనికిరా? ఈ పెనాలేమిటి?'' అన్నాను, సుబ్బారావు ఎదురుగుండా వున్న దృశ్యం చూస్తూ. అతని ఎదురుగా మూడు పెనాలు, మూడు కలశాలు, మూడు చెంబాలు, కలశంలో నూనె, వేరే డబ్బాలో గోదాము నూనె, మూడు పెనాల ప్రక్కన సన్నగా అగ్నిహోత్రం. ఒకటి మాత్రం చిన్న చిన్న నర్సీ చితకలు, కలప చిత్రీలు గల ఇటుకల పొయ్యి. రెండోది వత్తుల స్టవు, మూడోది గేసు బిగించిన కుంపటి. పెనాల మీద కుంకం బొట్లు ఇంకా చెరగలేదు. త్రిందన మంట పెట్టలేదు. ప్రక్కనే మూడు స్టీలు గిన్నెలు ఖాళీగా వున్నాయి. మూడింట్లో మూడు గరిటెలున్నాయి. ఒకటి కర్ర గరిటె, రెండోది మిల్లు గరిటె, మూడోది స్టీలు గరిటె. ఎదురుగా ముక్కు మూసుకుని పచ్చని అంగ వస్త్రాలతో నలుగురు పెద్ద మనుషులు జపం చేసుకుంటున్నారు. చూస్తే అందరూ పాతిక సంవత్సరాలకు లోపువారే. నాలుగు చోట్ల పెసర మొక్కలు సన్నటి తివాసీ పరిచినట్లు వున్నాయి. నేను అటువైపు నడిచాను కాస్త నెమ్మదిగా.

''ఆగు, అక్కడ కూర్చోవాలంటే పెసర పిండితో నలుగుబెట్టుకుని స్నానం చేసి మరీ కూర్చోవాలి. ఇదేమైనా వ్రతమనుకున్నావా? హోటల్లో బల్ల అనుకున్నావా నీ ఇష్టం వచ్చినట్టు కూర్చోవడానికి?'' అన్నాడు సుబ్బారావు పెసర తిలకం దిద్దుకుంటూ. కుంకం మధ్యన పెసర ముద్దలు పెద్దవి మూడు కొసలుగా అంటించాడు. ''అది కాదురా నేను...'' అంటూ సర్దుకోబోయాను. సుబ్బారావు ''ఈ పెసర

అమ్మాయిని చూడడానికి వస్తుంటే'' అన్నాను.

''ఆయన నా మాట ఎప్పుడు ఏది విన్నారు చెప్పండి? ఇలా అమ్మాయికి ఏ సంబంధం కుదరడం లేదని సహస్ర పెసరోదయ వ్రతం ఆచరించాలనుకున్నారట. నిన్న మీకు కబురెట్టారు. మీరు ఇంట్లో లేరని తెలిసింది. వ్రతం దారి వ్రతందే అంటూ, ఇవాళ పెసలు పోశారు. రోజూ అయిదుగురికీ అయిదేసి అట్లు వేడి వేడిగా వేస్తారట. తమ ఆరాధ్య దైవం పెసరేశ్వర స్వామికి సరిగా పెసరారాధన చేయలేదని, స్వామికి కోపం వచ్చిందని నన్ను నానా మాటలు ఆడారు. అందువల్లనే అమ్మాయికి వచ్చిన అన్ని సంబంధాలు తప్పిపోతున్నాయట, నన్నేం చేయమంటారు చెప్పండి'' అంది శ్యామల పెసర పప్పు రుబ్బుతూనే.

''మీరు నిత్య పెసర సమారాధకులు. మీ వల్ల పెసరేశ్వర స్వామికి అపరాధం ఏమిటండీ?'' అన్నాను పెసర రొట్టె ముక్కలుగా తరుగుతూ. వాటితో మరిగిన నీళ్ళు వేరే తొలిపి పక్కనే పెట్టారు.

''ఆ మధ్య ఇంటిల్లిపాదికీ వంట్లో బాగులేక నేను, మా ఆఖరి అమ్మాయి వారం రోజుల పాటు పెసరట్లు మానేసి, ఇడ్లీ వేసుకున్నాం. ఈయన ఊళ్ళో లేరు కదా అని పప్పు నానబోయలేదు. ఓ రోజు ప్రొద్దుటే కేంప్ నుండి వచ్చి ఆవు దగ్గరనుంచి కేకపెట్టారు. ప్రొద్దుటే

ఆవు పాకలో నుంచి కేకపెడ్తే ఏమిటో అనుకున్నాను. ఆవు తన్నిందేమోనని భయపడ్డాను. అబ్బే అదేం కాదు. ఆ ఆవుగారు అరచి, ఆవు భాషలో తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పిందిలా వుంది. 'దీనికి పెసర కుడితి పోయడం లేదా, ఎన్నాళ్ళయింది?' అని అరిచారు. నాకు పై ప్రాణాలు పైనే పెసర లోకాలను చేరుకున్నాయనుకోండి అన్నగారూ'' అంది శ్యామల.

''అయ్యో! వాడికి చాలా కోపం వచ్చి వుంటుందే మీరు తినకపోతే తినకపోయారు పెసరట్లు, ఆవుకి కాస్త పెసలు కడిగి వాసన చూపించలేకపోయారా?'' అన్నాను నేను శ్యామలతో.

వెళ్ళినవారు పిల్ల నచ్చలేదని రాశారు. దాని మొహాన రాసిపెట్టలేదు, నచ్చలేదు. అలా అనుకోకుండా ఈయన మాత్రం మధ్యాహ్నం వచ్చారు కదా పెసరట్టు పెడితే ఏమనుకుంటారో అని బూంది పెట్టాం, జాంగ్రీ పెట్టాం, టీ ఇచ్చాం. ఈ ఉపచారాలు అపచారం చేశాయి. పెసరకట్టు ఇచ్చినా ఈ పెళ్ళి సంబంధం కుదిరేదే, పెసరట్టు వేసి పెట్టినా ఈ సంబంధం అయ్యేదే, నీ సలహా వల్లనే విఫలమైందంటూ ఆడిపోసు



''అదే పొరపాటయిపోయిందండీ, ఆనాటి నుంచి మాతోటి సరిగా మాట్లాడడంలేదు. దానికితోడు మొన్న ఉత్తరం వచ్చింది, అమ్మాయిని చూసుకోవడానికి వచ్చి కున్నారు... మీరు స్నానం చేసి రండి. ఓ వాయ రుబ్బుదురుగాని, మళ్లీ ఆయన విసుక్కుంటారు. సుముహూర్తం దగ్గరపడింది అని కేకలేస్తారు'' అంది శ్యామల.

నేను చన్నీళ్ళతో స్నానం అయిందనిపించి పెసర గంజిలో పిడిచి ఆరేసిన పచ్చ లుంగీ పంచలా కట్టుకుని రుబ్బురోలు దగ్గర కూర్చున్నాను, తిరుగుతున్న

పాత్రానికి సారథ్యం వహించాలని.

సుబ్బారావు అక్కడికి వచ్చి "582, అందుకో ఆపకు. శ్యామలా నువ్వెళ్ళి ముక్కలు కోయి. సుముహూర్తానికి 12 నిమిషాలే వుంది పద. మృదు చిత్తాయై నమః, కారుణ్యవదనాయై నమః" అంటూ హాలులోకి తిరిగి వెళ్ళిపోయాడు.

నేను బిత్తరపోతూ రుబ్బురోలు పాత్రం తిప్పుతున్నాను. పప్పు నలుగుతోంది. నా మనసు పరి పరి విధాల పోతోంది. సుబ్బారావుకి పెసర పిచ్చి పట్టలేదు కదా అనుకున్నాను. దేశాభిమానం, కులాభిమానం, ప్రాంతీయులపై అభిమానం, ఆఖరికి పెసరాభిమానం అన్నీ నప్పుకున్నాం. ఈ వ్రతమేమిటో అర్థం కాలేదు. "శ్యామలగారూ! ఈ వాయ రుబ్బడానికి నేనేమీ కష్ట పడడం లేదు కానీ, ఇప్పుడీ వ్రతమెందుకు వచ్చిందండీ? ఈ పెనాలేమిటే, ఈ భోక్తలేమిటి?" అన్నాను.

"సంబంధం తప్పిపోయినదన్న ఉత్తరం వచ్చిన మర్నాటినుంచీ ఆవుకి ప్రొద్దుటే పెసరపిండి, తెలగపిండి కలిపి తినిపిస్తున్నారు. మొన్న ఉన్నట్టుండి, నేను సహస్ర పెసరోదయ వ్రతం ఆచరిస్తున్నాను, నువ్వు సహకరించాలి. మనం చేసిన తప్పులు దిద్దుకుని, నా ఇష్ట దైవం పెసరేశ్వరుని కరుణ తిరిగి పొందాలంటే వెయ్యి ఉదయాలు పెసరేశ్వర స్వామిని కొలవాలి. ప్రతి ఉదయం అట్లు అయిన తర్వాత మూడు పెనాలతో అయిదుగురు ఋత్విక్కులతో పెసర భోగం చేయాలి.




నువ్వు కాదనకు, మన అమ్మాయికి ఈసారి సంబంధం తప్పకుండా కుదురుతుందన్నారండి" అంది శ్యామల.

"అదా! పోన్లెండి. వాడి మనోరీతి వాడిది. ఆడపిల్ల పెళ్ళంటే ఇన్ని వ్రతాలు చేయాల్సి వస్తోంది కానీండి. శ్రావణ మంగళవారంలాగానే అనుకోండి" అన్నాను కాస్త అర్థమయినట్లుగా.

శ్యామల "ఏమిటండీ అన్నయ్యగారూ! మీరు కూడా అలా అంటారు? ఆయనకేం లోటు చేశాననీ నన్నిలా బాధపెడ్తున్నారు? కాపురానికి వచ్చింది లగాయితు పెసర వంటకాలే, మా మామగారి తద్దినమప్పుడు తప్ప మినుము మొహం చూడడం లేదు. ఇంట్లో మరేదీ చేయడానికి వీలు లేదు. పిల్లలు ఇడ్లీను మాసి మైసూరు పాకు అనుకుంటున్నారు. మొన్నటికి మొన్న 'అమ్మా ఇడ్లీ ఖరీదా' అని మా ఆఖరిదంటే ఎంతో కష్టం తోచింది. పోనీ పత్తినే పెసరట్టు పోయడానికి వీలు లేదు. కరివేపాకు, కొత్తిమీర, పుదీనా, గోంగూర, తోటకూర, ఆఖరికి దురదగొండాకు కూడా వేసి కాల్చాలి. అల్లం ముక్కలు పెసర బద్దల్లా కోసి కోసి నా చేయి మూపుడు వేలు వంగిపోయింది. జీలకర్ర వేరిగి వేరిగి నా కళ్ళలో పువ్వులు వేశాయి" అంది.

సుబ్బారావు "అయిందా పిండి రుబ్బడం? ఆ కలశాల్లో చేర్చు, మరీ పలచన చేయకు. పెసర జలంతో నువ్వు మళ్ళీ పంచ జాడించి, కట్టుకుని మిగతా భోక్తల దగ్గర కూర్చో" అని నాకు చెప్పి శ్యామలతో "ముక్కలు, నూపప్పు, అన్నీ వేదిక మీదకు చేర్చి మీరూ, పిల్లలు వంటింట్లో కూర్చోండి పెసరట్టు వేసే సుముహూర్తం మాద్దురుగాని" అన్నాడు.

కట్టెల పొయ్యి మీద, గేసు కుంపటి మీద, కిరసనాయిలు స్టవ్వు మీద, సుబ్బారావు పెసరట్లు వేస్తూ, నమస్కరిస్తూ, నవ్వుతూ పెనం మించి రకరకాల అట్లకాడలతో ఒక అట్టు తర్వాత ఒక అట్టు మా అందరికీ అందిస్తూ వుంటే నకులుడి నాలుగో అవతారం అనిపించాడు. అట్లు తిని పెసరపానకం తాగేసరికి తాంబూలంతో సుబ్బారావు గౌరవంగా నిలబడి వున్నాడు. పైన ఒకదీపం అంకెలతో వుంది 4 123 అని చూపించుతోంది. సుబ్బారావు "మనది సుదూర యాత్ర. ఇంకా 996 రోజులు గడపాలి. మీరు

ప్రభవ దీపావళి
శుభాకాంక్షలతో
భావన కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
హరిత అపార్ట్‌మెంట్స్ | రాహుల్ మ్యాన్షన్స్ | ప్రమోద ఎన్‌క్లేవ్
మొగల్‌రాజపురం | లబ్బీపేట | కొండపల్లి
30 ఎ.ఎం.సి.కాంప్లెక్స్ గవర్నర్‌పేట
విజయవాడ 520 002 ఫోన్ 65605
BUILDING BLOCKS FOR THE FUTURE
ADWISE

